## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- పలువురు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

2




www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 3, ఫిబ్రవరి 2026 పేజీలు:4


# మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

### జోరుగా ఎన్నికల ప్రచారం: ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 2:

మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో సోమవారం మున్సిపాలిటీ ఎన్నిక ల్లో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 5వ వార్డు చాపల బాపురెడ్డి, 6వ వార్డు పెద్దగాని కళావతి సోమన్న, 7వ వార్డు అభ్యర్థి జిలుకర సురేందర్, 8వ వార్డు అభ్యర్థి కేతిరెడ్డి సుమలత, నరేష్ రెడ్డి 13వ వార్డు బసన్న బోయిన ఐలమ్మ లను భారీ మెజార్టీతో గెలిపించాలంటు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గడప గడప ప్రచారం మిగతా 2లో..









# అభివృద్ధికి పట్టం కట్టండి

- మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి
- 13, 14, 17 వార్డుల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే



2




# తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లోలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆమె తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తొర్రూరు మున్సిపల్ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తొర్రూరు పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. తొరూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఈ ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయమని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.







# అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- పలువురు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 2:**

తొర్రూరు మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు అధ్యక్షుడు జాటోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో దస్రు తండా చెందిన భూక్య సూర్య, శత్రు, సోమ్లా, భాస్కర్, యాకూబ్, యాకు, విజయ్, రవి, రమేష్, బద్రు, వస్రం, రాజన్న, నరేష్, సురేష్, శీను లతోపాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ గెలుపు కోసం దస్రు, ఎర్ర సోమ్లా తండాలలో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుం దన్నారు. ప్రజా సంక్షేమం,పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. దస్రు, సోమ్లా తండాలోని సిసి రోడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,నాయకులు దొంగరి శంకర్, కోటేష్, బసనబోయిన రాజేష్ యాదవ్, వినోద్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి పట్టం కట్టండి

- మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి
- 13, 14, 17 వార్డుల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 2:**

వనపర్తి మునిసిపాలిటీ అభివృద్ధికి ఓటర్లు తమ ఓటు ద్వారా పట్టం కట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జిల్లా కేంద్రంలోని 13, 14, 17 వార్డుల్లో మార్నింగ్ వాక్ చేపట్టారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని ఆయా వార్డు మహిళలు ఎమ్మెల్యేకు తిలకం దిద్దుతూ మంగళ హారతులు డప్పు వాయిద్యాల మధ్యన పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డ్ సెలెక్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చాక వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్ మహిళా సంఘాల కు వడ్డీ లేని రుణాలు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథ కాలు చేపట్టి ప్రజలకు వెన్ను దన్నుగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పైడాల శ్రీనివాసరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టోజు శారద బ్రహ్మాచారి, పరశురాం, బి. కృష్ణ, యాపర్ల రామ్ రెడ్డి, గోనూరు రాజు, ఖాజా బాబా తదితరులు పాల్గొన్నారు.





# 22 వార్డుల్లో విజయం సాధిస్తాం



## కాంగ్రెస్ హయాంలోనే పట్టణాభివృద్ధి

## స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 2:**
ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపాలిటీ 22 వార్డులతోపాటు ఆమనగల్ పట్టణంలోని 15 వార్డులలో అధిక మెజార్టీతో విజయం సాధిస్తామని



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని విజయేందర్ నివాసంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజిసింగ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పట్టణాలు అభివృద్ధి పథంలో రాణించాయని కల్వకుర్తి పట్టణంలో 70 కోట్లతో , ఆమనగల్ పట్టణంలో 68 కోట్లు తో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీలను మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా శ్రీనివాస్ గౌడ్ లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 1వ వార్డు వడ్డే శివ, 2వ వార్డు ప్రియాంక రంజిత్, 4వ వార్డు, హుమ్లి హనుమ నాయక్, 5వ వార్డు కర్ణాకర్ రెడ్డి, 6వ వార్డు రేణుక రాజశేఖర్, 7వ వార్డు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,8వ వార్డు పద్మ,10వ వార్డు షేక్ ఏజాస్, 12వ వార్డు మిరియాల ప్రభావతి, 13వ వార్డు బృంగి ఆనంద్ కుమార్, 14వ వార్డు కొలుకుల హైమావతి శ్రీనివాసులు, 15వ వార్డు అస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు లలితా వెంకట్ రెడ్డి, 17వ వార్డు షాన్ వాజ్ ఖాన్, 18 వ వార్డు రజియా బేగం మక్బూల్, 19వ వార్డు సోఫీ మహమూద్, 20వ వార్డు లలితా శ్రీకాంత్ రెడ్డి, 21వ వార్డు మబ్బు రామరాజు, 22వ వార్డు రాజేష్ కుమార్ లకు భీ ఫామ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మాజీ సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ్, రమాకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎల్లికల్ నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

**కల్వకుర్తి,నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 2:**
ఎల్లికల్ నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ జల్లెల్ల పద్మ కృష్ణయాదవ్ ఉప సర్పంచ్ మున్యా నాయక్ సెక్రెటరీ అబ్జిత్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సింగం బాలస్వామి గౌడ్ మార్కెట్ చైర్మెన్ సింగం విజయ్ గౌడ్ మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి వార్డ్ సభ్యులు పర్వతాలు పరమేష్ శేఖర్ వెంకటమ్మ వెంకటయ్య రాములు బాలరాజు గ్రామ పెద్దలు గుండయ్య నారాయణ మొగలాల్ శ్రీశైలం వెంకటయ్య అశోక్ జంగయ్య , సిబ్బంది పాల్గొన్నారు

## ఇచ్చిన హామీని నెరవేర్చుతూ.. మాట నిలబెట్టుకున్న సర్పంచ్

### గ్రామాన్ని.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాడమే మా లక్ష్యం.. కిస్టాపురం గ్రామ సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్

**(నేటి ఫోకస్ న్యూస్: కిష్టాపురం,తొర్రూర్ రూరల్)**





సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొకటి నెరవేరుస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్న కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్.ఎన్నికల ప్రచారంలో...తమని గెలిపిస్తే.. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు 2016/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేస్తానని చేసిన ప్రకటన నేడు అనేక కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది.

గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం... గ్రామానికి చెందిన విస్సంపల్లి యాకయ్య దంపతులకు ఆడబిడ్డ జన్మించడంతో, సర్పంచ్ వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి 2016/- రూపాయల నగదును కూడా అందజేశారు.ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## తల్లి కోసం తనయుల పోరాటం

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 2**
26వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి అపర్ణ శివరాజ్ పాటిల్ గెలుపు కోసం తనయులు సాయి తేజ పాటిల్, అభిషేక్ పాటిల్ మిత్ర బృందంతో 26వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26వ వార్డు అపర్ణ శివరాజ్ పాటిల్ కౌన్సిలర్ మరియు చైర్మన్ గా ఉన్నప్పుడు వార్డు అభివృద్ధితోపాటు, పట్టణాన్ని కూడా అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కౌన్సిలర్ గా మరొకసారి అవకాశం ఇవ్వాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, ఎండి గౌస్, షేక్ వసీం, ఎండి జబెర్,ఎండి షేక్ హైమద్, ఎండి వహీద్, షేక్ బాబా, ఎండి అజాం, ఎండి రహీం, ఎండి మోసిన్, ఎండి షాహిద్, షేక్ నవాజ్, ఎండి మహమ్మద్, ఎండి బాబా పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ ఆటో--రవాణా జేఏసీ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నేటి ఫోకస్ న్యూస్):**
ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఆటో, మోటార్ రవాణా రంగాల జేఏసీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ కార్యాలయంలో ఆటో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్త సమ్మెలో అన్ని ఆటో సంఘాలు, జేఏసీలు, క్యాబ్, లారీ సహా రవాణా రంగ సంఘాలు సమ్మెలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సారథి' పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సమ్మెకు



సంబంధించి తెలంగాణ రవాణా శాఖ జాయింట్ కమిషనర్‌కు సమ్మె నోటీసు కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్యతో పాటు ఏఐటీయూసీ బి.వెంకటేశం, ఐఎఫ్‌టీయూ వి.ప్రవీణ్, తెలంగాణ జాగృతి సలీం భాయ్, సీఐటీయూ కోటిరెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాజిరెడ్డి, క్యాబ్ యూనియన్ సలావుద్దీన్, నాగేష్, శాతం రమేష్, కె.రామాంజనేయులు, పరిసరాములు, నిరంజన్, రామకృష్ణ, దయానంద్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# నాచారంలో ఘనంగా మల్లెల నర్సింగరావు జన్మదిన వేడుకలు

నాచారం, ఫిబ్రవరి 2(నేటి ఫోకస్ న్యూస్)

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా బీజేపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు జన్మదిన వేడుకలు నాచారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ గజమాల, శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.సమాజ సేవలో, పార్టీ బలోపేతంలో నర్సింగరావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంతోష్, మహేందర్, ఏర్పుల నర్సింగరావు, శివ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 2:




కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు సామ బంగారయ్య, పురుషోత్తం గాంధీ లకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, బృంగి ఆనంద్ కుమార్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, 21వ కౌన్సిలర్ అభ్యర్థి రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, రాం పర్వతాలు, బృంగి ప్రవీణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, చిన్న, పడకండి వెంకటేష్ ,దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల కళలను సృజనత్మకతను వెలికితిస్తున్న ప్రధమ్ సంస్థ

## రెండు రోజులు విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్య శిక్షణ

## జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 02

మహబూబాద్ జిల్లా బయ్యారం గ్రామంలో బాలిక పాఠశాల లో ప్రదమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ భాగంగా గ్రామంలోని పాఠశాలల గల పిల్లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్, వివిధ రకాల థీమ్స్ గురించి అవగాహన కల్పించడానికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించారు. చెన్నై నుండి ఎక్సపర్ట్ స్వాతి ప్రియా విద్యార్థులతో వివిధ రకాల ఎక్సపర్మెంట్స్ చేసి చ ూ వి ం చా ర ు అనంతరం ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి నిర్వహించిన విద్యార్థులకు రిటైర్ మండలం



విద్య శాఖ అధికారి సర్టిఫికెట్స్ పి.దేవేంద్ర చారి ఇవ్వడం జరిగింది . మా పిల్లలో ఉన్న కళలను మాకు చూపిస్తూ, వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుంటున్నారు. ఇలాంటి సృజనాత్మకతను, కళ ను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని వివరించారు. తదుపరి ఇలాంటి చక్కటి అవకాశం అందిస్తున్న జిల్లాలో కో ఆర్డినేటర్ స్రవంతి ని ఉపాధ్యాయలు అభినందించారు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ సెంటర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్, క్రియేటివిటీ క్లబ్ కో ఆర్డినేటర్ తాటి మల్లయ్య స్కూల్ హెడ్ మాస్టర్ మండల విద్య శాఖ అధికారి లక్ష్మణ్ రావు,లావణ్య, గాయత్రి, పల్లవి, సునీత, శ్రీలత, వనజ, మధు బాబు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయలు పాల్గొన్నారు

# గెలుపే లక్ష్యంగా కర్నె నాగరాజు ఇంటింటి ప్రచారం



తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 02

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నె నాగరాజు-నాగజ్యోతి తన మద్దతుదారులతో కలిసి ఆదివారం 11 వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నె నాగరాజు మాట్లాడుతూ... రైతుబంధు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, హరితహారం, గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. గతంలో రూ.200లు ఉన్న పెన్షన్ను పెంచి వృద్ధులు,వితంతువులకు రూ.2,116లు, వికలాంగులకు 500లు ఉన్న పెన్షన్ రూ.4,116లు అందించి పేదలను ఆదుకున్న పార్టీ బీఆర్ఎస్ అని గుర్తు చేశారు.

ఈ పథకాల ప్రతినిధిగా మీ ముందుకు వచ్చానని, తనను ఆదరించి గెలిపించాలని కోరారు.కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే దయాకర్ రావు సహకారంతో 11వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానని కర్నె నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో

మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య,మాజీ కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి,వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,యూత్ అధ్యక్షులు చింతల రాజు,కర్నె సాయి రోహన్,పైండ్ల కృష్ణ,పెండం సాయి, సోషల్ మీడియా ఇంచార్జి మండల శివ మణి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.